


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153
# వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
నిజమైన వార్తలు • నిష్పక్షపాత విశ్లేషణ • ప్రజల పక్షాన అక్షరం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 12 | శుక్రవారం 12 జూన్, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

# మున్సిపల్, శాతవాహన విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**ఈ నెలాఖరులో నూతన కలెక్టరేట్ సీఎం చేతుల మీదుగా ప్రారంభం.**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

జూన్ 11 వార్త సాక్ష్యం: జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించ నున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల తో పాటు శాతవాహన విశ్వ విద్యాల యంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని **మిగతా2లో**





# ప్రజా సంక్షేమంలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి

**రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి**

వార్త సాక్ష్యం

ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి చంద్రయ్య,చెన్నూర్ మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ,వైస్ చైర్మన్ వినయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి 60 మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.రైతుల ఆర్థిక అభివృద్ధి కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం **మిగతా2లో**

# రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు



- **తొలి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్టు పొంగులేటి వెల్లడి**
- **దీని ద్వారా శిథిలావస్తలో ఉన్న భవనాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడి**
- **భవనాల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**

వార్త సాక్ష్యం : రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాల తో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన **మిగతా2లో**



# హైదరాబాద్‌కు ఐఐఎం కావాలి

**కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి**

వార్త సాక్ష్యం :దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ **మిగతా2లో**

# కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు

**'టీఆర్ఎస్'పై ముప్పేట దాడి**

- **కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు పేరు చిక్కులు**
- **'టీఆర్ఎస్' పేరు తమదేనంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్**
- **మహారాష్ట్రకు చెందిన ఓ పార్టీ కూడా అదే పేరు కోసం దరఖాస్తు**
- **కవిత పార్టీ పేరుపై ఈసీకి వందలాది ప్రజా అభ్యంతరాలు**
- **వివరణ ఇచ్చేందుకు ఎన్నికల సంఘాన్ని కలవనున్న కవిత ప్రతినిధులు**



వార్త సాక్ష్యం:కవిత ప్రతిపాది ంచిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవుతు న్నాయి. పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం రాజకీయ వర్గాల్లో **2లో**

# పనిచేయని సీఎంకు ఇన్నిక్యాంపు కార్యాలయాలు ఎందుకు?



వార్త సాక్ష్యం: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, **2లో**

# తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ రగడ



- **ఓటర్లు తమ నియోజకవర్గాల్లోనే ఓటు వేసేలా చూడటమే దీని లక్ష్యమని వెల్లడి**
- **తెలంగాణలో బీజేపీ ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని వ్యాఖ్యలు**

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ఇప్పుడు రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఈ అంశంపై బీజేపీని విమర్శిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. **వివరాలు2లో**

# జగన్ నిజంగానే ఓ 'కాక్రోచ్'.. అందుకే ప్రజలు 'హిట్' కొట్టి తరిమేశారు: ఎమ్మెల్సీ శ్రీకాంత్



వార్త సాక్ష్యం

మాజీ ముఖ్యమంత్రి జగన్ నిజంగానే ఒక బొద్దింక (కాక్రోచ్) లాంటి వారని, అందుకే 2024 ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే 'హిట్'తో గట్టిగా కొట్టి సమాధానం చెప్పారని టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత కూడా జగన్‌కు లేదని ఆయన మండిపడ్డారు. గురువారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. మెగా డీఎస్సీపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. జగన్ చేసిన కాక్రోచ్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. **మిగతా2లో**

# నీతి ఆయోగ్ భేటీలో 'స్వర్ణాంధ్ర @2047' విజన్.. సీఎం చంద్రబాబు కీలక ప్రజంటేషన్

వార్త సాక్ష్యం

ఢిల్లీ వేదికగా జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రణాళికను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ 'వికసిత భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ2047' విజన్‌ను ఆయన సభ్యుల **మిగతా2లో**



# మున్సిపల్, శాతవాహన విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి:అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనం తరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయా లను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండేసేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్ ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయినిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం 1 లక్ష 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ సంవత్సరం నిర్ణీత తేదీకి ముందుగానే 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని,అకాల వర్షాల దృష్ట్యా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.జిల్లా అధికార యంత్రాంగం,పోలీస్ శాఖ సమన్వయంతో లారీలు,హమాలీల సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియ విజయవంతం చేయడం అభినందనీయ మని తెలిపారు.మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ మహిళల గౌరవాన్ని పెంపొందించే విధంగా మహిళ శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణ సదుపాయం కల్పించి వివిధ వ్యాపారాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, ఆర్ టి సి అద్దె ఒప్పందంతో మహిళ సంఘాలకు బస్సులు అందించి అదనపు ఆదాయం పొందే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, సోలార్ పవర్ ప్లాంట్ లు వంటి అనేక వ్యాపారాలలో మహిళలను భాగస్వామ్యలను చేయడం జరుగుతుందని,ఆర్ టి సి బస్సుల ద్వారా ఒక్కొక్క బస్సుకు 70 వేల రూపాయల ఆదాయం చేకూరుతుందని తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ లో 25 వేల మంది జనాభా ఉన్నారని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ లో 5 పడకలతో దయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 23 మంది వైద్యులతో పాటు సిబ్బందిని నియమించి వైద్య పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.10 పడకలతో ఐసీయూ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకురావడం జరిగిందని,సి సి రోడ్లు, మురుగు కాలువలు, సోలార్ హైమాస్ లైట్ల ఏర్పాటుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి దాదాపు 2 వేల మది విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ లో పోచమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని,కూరగాయల,మాంసపు ఉత్పత్తుల మార్కెట్ ఏర్పాటు చేసి వ్యాపారులకు అవకాశం కల్పించ డంతో పాటు ప్రజలకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజక వర్గంలో 2 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వృత్తి విద్య నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 30 కోట్ల రూపాయలతో నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి ఇంటింటికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ ప్రాంతంలో 15 సంవత్సరాల వరకు నీటి కరువు లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. మున్నూరు కాపు, ముదిరాజ్, మెరుగు, పద్మశాలి,అంబేద్కర్, మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ ల ఏర్పాటుకు నిధులు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, 2వ విడతలో నియోజకవర్గానికి 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పట్టణ ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేసి 1 సంవత్సర కాలంలో టెండర్ ప్రక్రియ,నిర్మాణం చేపట్టి త్వరగా పనులు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.100 పడకల ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేపట్టి భవిష్యత్తు తరాలలో మార్పు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.విద్యా రంగంలో కేంద్ర నివేదికలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో,ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో మొదటి స్థానంలో ఉందని చెప్పేందుకు గర్వపడుతున్నామని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో 5 వేల మంది విద్యార్థులు చేరారని తెలిపారు. బస్తీ దవాఖానాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని,మాత శిశు ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది, వైద్య పరికరాల ఏర్పాటుతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారని, వాక్సినేషన్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ మున్సిపల్ కార్యాలయానికి మంజూరైన 4చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించారు. ఒక్కొక్క వాహనం 10 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో 8 వాహనాలు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం అందిన వాహనాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు?

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

## నీతి ఆయోగ్ భేటీలో 'స్వర్ణాంధ్ర ఏ2047' విజన్.. సీఎం చంద్రబాబు కీలక ప్రజంటేషన్

-మొదటిపేజీ తరువాయి:

ఆయన సభ్యుల ముందుంచారు. ఈ విజన్ ద్వారా రాష్ట్రాన్ని సంపన్న, సమ్మిళిత, ప్రపంచ పోటీతత్వ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు. మానవ వనరుల ఆధారిత అభివృద్ధి నమూనాను అమలు చేస్తామని చంద్రబాబు వివరించారు. దీని ద్వారా సంపూర్ణ పేదరిక నిర్మూలన, భారీ ఎత్తున ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, జల, ఇంధన భద్రత కల్పించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని తెలిపారు. వ్యవసాయ-టెక్, లాజిస్టిక్స్, డీప్-టెక్ వంటి రంగాలను అనుసంధానిస్తూ అభివృద్ధిని వేగవంతం చేస్తామని అన్నారు. పాలనలో పారదర్శకత, సామర్థ్యం పెంచేందుకు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విశ్లేషణలు, రియల్ టైమ్ మానిటరింగ్ వ్యవస్థలు, 'అవేర్' వంటి ముందస్తు అంచనా సాధనాలను వినియోగిస్తున్నామని, ఇవి మెరుగైన పౌర సేవలకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలనా సంస్కరణలు, పారదర్శక విధానాలు, వ్యాపార అనుకూల వాతావరణం కారణంగా గత రెండేళ్లలోనే ఆంధ్రప్రదేశ్‌కు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి సభకు తెలియజేశారు. దీనివల్ల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక వృద్ధికి మార్గం సుగమమైందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రాల మధ్య పెట్టుబడుల ఆకర్షణ కోసం అనారోగ్యకరమైన పోటీ తగదని హితవు పలికారు. కేవలం ప్రోత్సాహకాలపై ఆధారపడకుండా మౌలిక సదుపాయాల బలోపేతం, విధాన స్థిరత్వం, అనుమతుల వేగవంతం వంటి సుస్థిర అభివృద్ధి మార్గాలపై దృష్టి సారించాలని రాష్ట్రాలకు సూచించారు.

## జగన్ నిజంగానే ఓ 'కాక్రోచ్'.. అందుకే ప్రజలు 'హిట్' కొట్టి తరిమేశారు: ఎమ్మెల్సీ శ్రీకాంత్

-మొదటిపేజీ తరువాయి:

తీవ్ర అక్రమాలకు పాల్పడిన జగన్ ఇవాళ నీతులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. అమరావతి నిర్మాణం కోసం 2014 నుండి కన్న కలలను నాశనం చేయడానికే జగన్ విషప్రచారం చేస్తున్నారని, ఆయన ఇప్పుడు రోడ్లపైకి వస్తే ప్రజలు కొట్టేలా ఉన్నారని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, రికార్డు సమయంలో పూర్తి చేసిన మెగా డీఎస్సీపై జగన్ రెడ్డి చేస్తున్న నిరాధార ఆరోపణలు 16 వేల నిరుద్యోగ కుటుంబాల ఉసురు పోసుకోవడమేనని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. "12 ఏళ్లుగా డీఎస్సీ కోసం ఎదురుచూసి, రాత్రింబగళ్లు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలపై జగన్ అక్కసు వెళ్లగక్కుతున్నారు. గొడ్డలి పార్టీ నేతల తప్పుడు ఆరోపణల వల్ల డీఎస్సీ అభ్యర్థులు మానసిక క్షోభకు గురవుతున్నారు. వారి ఉసురు జగన్‌కు తగలకుండా పోదు" అని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఆధారాలతో సహా వివరణ ఇస్తున్నా, జగన్ అవే అబద్ధాలను పదేపదే ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని, ఆనాడు ఉద్యోగాలు రాక 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని, ఆ పాపం జగన్‌దేనని శ్రీకాంత్ ఆరోపించారు. "'నాడు-నేడు' పేరుతో విద్యాశాఖలో భారీగా దోచుకున్నారు. జీఓ 117 తెచ్చి 12 లక్షల మంది పేద పిల్లలను బడులకు దూరం చేశారు. కల్తీ మద్యంతో రూ.3,500 కోట్లు దోచుకుని 30 వేల మంది మహిళల మాంగల్యాలు తెంచిన జగన్.. ఇప్పుడు నీతులు చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది" అని విమర్శించారు.

## కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు..

-మొదటిపేజీ తరువాయి: కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయి. పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'టీఆర్ఎస్' అనే పేరును ఇతరులకు కేటాయించవద్దంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) పలు వైపుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ వివాదంలో ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'టీఆర్ఎస్' అనే పేరు 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రతో, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తమ పార్టీని ప్రజలు 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని, కాబట్టి ఆ పేరును వేరొకరికి కేటాయించవద్దని కోరుతూ ఈసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. మరోవైపు, కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' అనే సంస్థ కూడా 'టీఆర్ఎస్' అనే పేరు కోసం ఈసీకి దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు దరఖాస్తు చేసినట్లు తెలియవచ్చింది. ఇవి మాత్రమే కాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటన ఆధారంగా సుమారు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. అదే సమయంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో పార్టీ కూడా 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామాన్ని వాడటంపై అభ్యంతరం తెలుపుతూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది.

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

-మొదటిపేజీ తరువాయి:ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## హైదరాబాద్‌కు ఐఐఎం కావాలి..

-మొదటిపేజీ తరువాయి:ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పైసలు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కుల సర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని అన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. కులాల మధ్య గోడలు కూల్చేందుకే ప్రతి నియోజకవర్గంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు.స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాల భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధి ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రో ఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్రం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ రగడ

-మొదటిపేజీ తరువాయి:కేవలం రాజకీయ లబ్ధి కోసమే విపక్షాలు ఈ అంశాన్ని రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. సిద్ధిపేట జిల్లా కుక్కునూరుపల్లి మండలం మత్పల్లిలో జరిగిన పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగినప్పుడు బీజేపీ పూర్తి స్థాయిలో మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మాత్రం విపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. "కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఈ ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. దీని ప్రధాన ఉద్దేశం ఒక్కటే.. ఓటర్లు తమకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గాల్లోనే ఓటు వేసేలా చూడటం, పారదర్శకతను పెంచడం" అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని, అందుకే ప్రజలు తమను నమ్ముతున్నారని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం.. రెండూ రైతులను, విద్యార్థులను, ఉద్యోగులను వంచించాయని ఆరోపించారు.

VARTHAA SAKSHAMU వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
శుక్రవారం 12 జూన్, 2026

## శ్రీశైలం మల్లన్న సేవలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు



శ్రీశైలం జూన్ 11 వార్త సాక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు దేవదాయశాఖ సి.హెచ్.సీతారామాంజనేయ ప్రసాద్ గురువారం శ్రీశైలంలో వెలిసిన మల్లికార్జున స్వామి భ్రమరాంబిక దేవి అమ్మవార్లను దర్శించుకున్నారు ముందుగా కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు, అర్చక స్వాములు, ఆలయ అధికారులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. దర్శనాంతరము వేదాశీర్వచనముతో శేష వస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామి అమ్మవార్ల చిత్రపటము అందజేశారు. ఈ సందర్భంగా సి.హెచ్.సీతారామాంజేనేయ ప్రసాద్ మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి సంబంధించి ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను కార్యనిర్వహణాధికారి వారితో చర్చించారు. శ్రీశైలం దర్శన భాగ్యానికి వచ్చే భక్తాదులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందు ండాలని ఆలయ అధికారులకు తెలిపారు.

మలేరియా మాసోత్సవాల సందర్భంగా,

## రాష్ట్ర, జిల్లా, మలేరియా అధికారులు.. ఆకస్మిక తనిఖీ

ఆత్మకూరు:–



మలేరియా మాసోత్సవాల సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆత్మకూరు పరిధిలోని గరీబ్ నగర్ లో గురువారం నాడు రాష్ట్ర మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి హుస్సేనమ్మ, జిల్లా మలేరియా అధికారి శ్రీ చంద్రశేఖర రావు , ఆరోగ్య విస్తరణాధికారి శ్రీ నిత్య పూజారి మొదలగు అధికారులు ఆకస్మికంగా తనిఖీలో భాగంగా. క్షేత్రస్థాయిలో సిబ్బంది మలేరియా పట్ల కల్పిస్తున్న అవగాహనను మరియు దోమల నివారణ చర్యలను పరిశీలించారు. కార్యక్రమము సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున రాష్ట్రమంతటా ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి దోమ నివారణ చర్యలు చే, ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని, దోమ కాటు వలన వచ్చే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎక్కడ కూడా మలేరియా డెంగ్యూ కేసులు నమోదు కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పట్టణంలో ఫాగింగ్ స్ప్రేయింగ్ వంటి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముందు జాగ్రత్తగా వసతి గృహాలలో స్ప్రేయింగ్ చేస్తున్నట్టు త్వరలోనే సమస్యాత్మకమైన గ్రామాల్లో కూడా స్ప్రేయింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. దోమ ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమం మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి హుస్సేనమ్మ, నంద్యాల జిల్లా మలేరియా అధికారి శ్రీ చంద్రశేఖర రావు ఆరోగ్య విస్తరణాధికారి నిత్య పూజారి ఆరోగ్య కార్యకర్తలు విశ్వనాథ్, భాస్కర్ ఆశా కార్యకర్తలు , పాల్గొన్నారు.

## నూరేళ్ల బంగారు భవిష్యత్తు కోసం కష్టపడి చదవండి.

– మందకృష్ణ మాదిగ సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలాలు యువతి యువకులు అనుభవించాలి

– జులై 7వ. తేదీ 32వ. ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి.



ఆత్మకూరు జూన్ 11 వార్త సాక్ష్యం

గురువారం మండల పరిధిలోని వడ్ల రామాపురం గ్రామం నందు గో టు విలేజ్ కార్యక్రమం ఆత్మకూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య, నియోజకవర్గం ప్రచార కార్యదర్శి భాషాపోగుల చిన్న వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాషపోగుల దరగయ్య మాదిగ హాజరయ్యారు. ముందుగా చదువుకున్న మాదిగ జాతి యువతి యువకులతో పలు విషయాలు చర్చించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో భాష పోగుల దుర్గయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ముల్లంగి నాగరాజు మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ మాదిగ సూచనల మేరకు గో టు విలేజ్ కార్యక్రమాలు నిర్వహిసు న్నామని తెలిపారు. విద్యార్థి విద్యార్థులు నూరేండ్ల బంగారు భవిష్యత్తు కోసం పట్టుదలతో చదవాలని ఉన్నత చదువులు చదవాలని సూచించారు. ఉద్యోగాలు సాధించి కీర్తి ప్రతిష్టలు సంపాదించుకోవాలన్నారు. చదవు మనకు స్థిరమైన ఆస్తిని పేర్కొన్నారు.మందకృష్ణ మాదిగ సాధించిన ఏ బి సి వర్గీకరణ ఫలాలు అనుభవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు యువత ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కర్నాటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవోస్ ఆత్మకూరు తాలూకా అధ్యక్షులు సాజిద్ బాషా ఘన సన్మానం

– ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

ఆత్మకూరు జూన్ 11 వార్త సాక్షం



ఏపీఎన్జీఎస్ ఆత్మకూరు తాలూకా అధ్యక్షుడుగా ఎన్నికైన ఎస్.సాజిద్ బాషాను, ఏపీటీఎఫ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో సబ్ ట్రెజరీ కార్యాలయం అజిత్ భాషను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఏపీజేఏసీ సభ్య సంఘాలలో భాగస్వామిగా ఉన్న ఏపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు అందిస్తుందని, ఆత్మకూరు జేఏసీ బలోపేతానికి సహకరిస్తామని ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా సాజిద్ భాష మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలను పరిష్కరించడంలో అందరం కలిసి సాధిస్తామని తన పై ఉంచిన బాధ్యతను సంపూర్ణ నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎం . ఎస్.ఉమ్మర్, ఏపీ ఆర్ టి ఎఫ్, కన్వీనర్లు కె . శంకర్, పి.అబ్దుల్ వహీద్, జిల్లా ఉపాధ్యక్షులు పి.తులసీశ్వర్‌రెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్‌లు కె.శ్రీనివాసులు, ఇక్బాల్ బాషా, జిల్లా కౌన్సిలర్లులు రామాంజనేయులు, సుబ్రహ్మణ్యం,సురేంద్ర సింగ్, శివ శంకర్, ఎస్. శివశంకర్, సీనియర్ నాయకులు శంకర్ , ఆత్మకూరు, కొత్తపల్లి మండల అధ్యక్షులు కె.అంబయ్య, డి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక కాలం ప్రధానిగా మోదీ రికార్డ్

– నెహ్రూ రికార్డును అధిగమించి,దేశంలోనే సుపరిపాలన

– అత్యధిక రోజులు 4,399 దేశ ప్రజలకు సేవలు

– ప్రధాన మంత్రి మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలి

– దేశ ప్రజల క్షేమం కోసం పాటుపడే మోది సంతోషంగా ఉండాలి

– దేశ ప్రధాని మోదీ కోసం ఉలిందకొండ రవి ఆధ్వర్యంలో కర్నూలులో పూజలు

కర్నూలు ప్రతినిధి, జూన్ 11 వార్త సాక్ష్యం



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా 12 సంవత్సరాల విజయవంతమైన ప్రజా పాలన సందర్భంగా కల్లూరు అర్బన్ 2 ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు గురువారం కర్నూలులో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసిన సందర్భంగా అలాగే దేశ రాజకీయ చరిత్రలో సువర్ణ అధ్యాయం సృష్టించిన నాయకుడు,మన భారత ప్రధాని నరేంద్ర మోదీ.2014 మే,26న,భారతదేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్రమోదీ 2026 జూన్ 10 నాటికి నిరవధికంగా 4,399 రోజుల పాటు భారత దేశ ప్రధానిగా కొనసాగుతూ దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రజల చేత ఎన్నికైన ప్రధానిగా అరుదైన ఘనత సాధించారు అని అన్నారు ప్రధాన మంత్రి మోదీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల కలకాలం సంతోషంగా ఉండాలని కోరుకుంటూ పట్టణంలో బిర్లా కాంపౌండ్ శివాలయంలో పురోహితులతో మోడీ పేరు మీద వారికి భక్తి శ్రద్ధలతో అర్చన అభిషేకాలు చేయించారు ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కల్లూరు అర్బన్ 2 తరపున భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయ బాలకృష్ణ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఎస్.మౌలాలి బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టుబడి రఘునాథ్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి గౌల పాండు రంగా యాదవ్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట శివుడు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ సన్నాహకం పై సమావేశం

– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు

– జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సూత్రాలు పాటిస్తే అధిక దిగుబడి

– ఆత్మకూరు మండల వ్యవసాయ శాఖ అధికారిని కె. హేమలత

ఆత్మకూరు జూన్ 11 వార్త సాక్ష్యం



ఖరీఫ్ సీజన్ సన్నాహకంపై ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు మరియు విత్తనాలు ఎరువులు పురుగుమందుల దుకాణాల డీలర్లకు గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావం ఉంటుందని కాబట్టి అందుకు అనుగుణంగా పంటలు రకాలు, ఎంపిక చేసుకునే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా విశిష్ట సేవా సంఖ్య ప్రతి ఒక్క రైతుకు తప్పనిసరిగా చేయించాలని ,విశిష్ట సేవ సంఖ్య ప్రాముఖ్యత అనగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ,పంటల భీమా ,పంట రుణాలపై వడ్డీ రాయితీ, యంత్ర పరికరాల పై రాయితీ ,మరియు సూక్ష్మ పోషకాల పై రాయితీ తదితర పథకాలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ విశిష్ట సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ పంటలకు ఎరువులు ఈ సంవత్సరం ఏపీఏఐయంఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ కార్యక్రమం అనగా వ్యవసాయ సిబ్బంది లాగిన్ నందు రిటైల్ డీలర్లను మ్యాపింగ్ చేయడం, రైతులకు యూరియా మరియు డిఏపి అమ్మే ప్రక్రియ పై ఆర్ఎస్కే సిబ్బందికి అవగాహన కల్పించారు. రైతులకు ఏపీఏ ఐఎంఎస్ యాప్ లను తమ మొబైల్లో ఇన్స్టాల్ చేయించి యాప్ యొక్క ఉపయోగాలను వివరించాలని తెలిపారు. రైతులు పంటల పిచికారికి డ్రోన్ సేవలను డ్రోన్ యాప్ ద్వారా పొందాలని తెలిపారు. విత్తనాలు ,ఎరువులు, పురుగుమందుల దుకాణాల డీలర్లతో వ్యవసాయ చట్టాలు, నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం. ఈ సందర్భంగా ఉప వ్యవసాయ సంచాలకులు గంగాధర్ రావు మాట్లాడుతూ ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని విత్తనాలు, ఎరువులు ,పురుగు మందుల డీలర్లు అందరూ వ్యవసాయ చట్టాలు ,నియమ నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని, డీలర్లు ప్రతిరోజు స్టాక్ బోర్డు ,ధరలు పట్టిక నిర్వహించాలని ,ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వంచే అనుమతి పొందిన విత్తనాలు ,ఎరువులు, పురుగుమందులు మాత్రమే అమ్మాలని, అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మ రాదని బిల్ బుక్కు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఈ–పాస్ గ్రౌండ్ బ్యాలెన్స్ ,స్టాక్ రిజిస్టర్ లో వ్యత్యాసాలు లేకుండా నిర్వహించుకోవాలని చట్టాలకు లోబడి వ్యాపారం నిర్వహించుకోవాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్ నుండి యూరియా, డిఏపి ఎరువులను ఏపీ ఏ ఐ ఎంఎస్ యాప్ ద్వారానే డీలర్లు అందరూ విక్రయించాలని అందుకు గాని ఎరువుల డీలర్లకు యాప్ వాడకంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి హేమలత, పాములపాడు మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి ,వెలుగోడు మండల వ్యవసాయ అధికారి స్వాతి, కొత్తపల్లి వ్యవసాయ అధికారి అమీరున్నిస బేగం మరియు ఆత్మకూరు సబ్ డివిజన్లోని వ్యవసాయ సిబ్బంది మరియు ఇన్పుట్ డీలర్లు పాల్గొన్నారు

## సిద్దాపురం గ్రామంలో శక్తి యాప్ పై ప్రజలకు అవగాహన హెడ్ కానిస్టేబుల్ నూర్ మహమ్మద్

ఆత్మకూరు జూన్ 11 వార్త సాక్ష్యం



శక్తి టీం ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో శక్తి యాప్ పై గ్రామ ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఐపీఎస్, ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్ ఆదేశాలతో ఆత్మకూరు శక్తీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ షేక్ నూర్ అహమ్మద్ సుప్రియ " శక్తీ యాప్ " పై గ్రామ ప్రజలకు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మనోహర్ పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ లు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నార ఈ సందర్భంగా శక్తి టీమ్ హెడ్ కానిస్టేబుల్ నూర్ మాహమ్మద్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన " శక్తి యాప్ " గురించి శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ, మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయవలెనని, 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అట్లా ఎవరయినా చేస్తునట్లయితే 112 కు గానీ, 1098 కి ఫోన్ చేసి చెప్పాలని తెలుపుతూ..ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్, ఏపీకే ఫైల్స్ లాంటివి ఏదన్నా మీ వాట్స్ అప్ లో పంపితే వాటిని ఓపెన్ చేయొద్దు అని తెలుపుతూ వాటి ద్వారా వారికీ జేరిగే ఆర్థిక నష్టాలను గురించి తెలిపి,వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు అంగన్వాడి కార్యకర్తలు అందరు వారి యొక్క ఆంధ్రాయిడ్ మొబైల్స్ ద్వారా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకొని, ఆపద సమయం లో ఎలా ఉపయోగించుకోవాలో తెలుపుతూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు స్కూళ్లకు కాలేజీలకు పిల్లలకు సెలవులు ఉన్న కారణంగా పిల్లలు బావులలో చెరువులలో ఈత కొట్టడానికి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించడం అయినది. అదేవిధంగా మీ, మీ ఇంట్లోని ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు ఖచ్చితంగా తలకు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేసే లాగా చెప్పమని చెప్పూ ఏదైనా అనుకోకుండా యాక్సిడెంట్లు జరిగితే తలకు దెబ్బలు తగలడం వల్లనే నూటికి 90 శాతం మంది చనిపోవడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కచ్చితంగా తలకు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిద్దాపురం గ్రామ ప్రజలు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశ ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
-వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలి
-మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి

జూన్ 11 వార్త సాక్ష్యం

జిల్లాలో చివరి దశలో ఉన్న వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా బీర్ పూర్ మండల కేంద్రం, నరసింహుల పల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు.వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, తహసిల్దార్, ఎంపిడివో, ఎంపివో, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యతతో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి





-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన
-వరి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత ఉండాలి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

జూన్ 11 వార్త సాక్ష్యం

నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం ప్రక్రియ, ధాన్యం నాణ్యత పరీక్షలు పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రయోజనం ప్రతి అర్హ రైతుకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు.ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఇళ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన సామగ్రి, సాంకేతిక సహకారం లబ్ధిదారులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ సొంత గృహాల్లో నివసించే అవకాశం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారికి భద్రమైన నివాసం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని, అందుకోసం అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పనుల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపి, వారి అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం,,కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల , మున్సిపల్ కమిషనర్ అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకెపి, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు

# గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి





-పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

జూన్ 11 వార్త సాక్ష్యం

మంచిర్యాల జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ లతో కలిసి సందర్శించి గ్రంథాలయ పరిధిలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రంథాలయంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి స్టేషన్ రోడ్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించిన

-రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్



జూన్ 11 వార్త సాక్ష్యం

ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ సిగ్నల్స్ కీలక పాత్ర పోషిస్తాయని, పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్,స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్,ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే,అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. సురేంద్రరావు, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, శ్రీకాంత్ రెడ్డి, మల్లెపూల నరసయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ రాజర్షిషా



జూన్ 11 వార్త సాక్ష్యం

మావల మండల కేంద్రంలోని కేఆర్కే కాలనీలో లబ్ధిదారుల కేటాయింపుకు సిద్ధంగా ఉన్న రెండు పడక గదుల (డబుల్ బెడ్ రూమ్) ఇళ్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇళ్లకు సంబంధించిన విద్యుత్, త్రాగునీరు,శానిటేషన్, ఇతర పెండింగ్ పనులన్నింటినీ వెంటనే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ స్థానిక గాంధీ పార్క్‌ను సందర్శించి,పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పార్క్‌లో నిర్మిస్తున్న 7 ఫామ్ పాండ్స్,5 బోర్ వేల్ రీచార్జ్ స్ట్రక్చర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు.వీటితో పాటు పిల్లలను ఆకట్టుకునే చిల్డ్రన్ ట్రైన్, పార్క్‌లోని ఇతర మరమ్మతు పనులను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,మెప్మా పీడీ రాజు,హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ శ్రీనివాస్‌లతో పాటు ఇంజనీరింగ్,రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల. అధికారులు,కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## సోని విజన్ షాపులో జరిగిన ఫోన్ల చోరీ

-కీలక ఆధారాలు, వేలిముద్రలను సేకరిస్తున్న క్లూస్ టీమ్
-ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్...



జూన్ 11 వార్త సాక్ష్యం

ఖమ్మం నగరంలోని ప్రముఖ విక్రయ కేంద్రమైన 'సోని విజన్' షోరూమ్ లో అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీ జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. నిందితులను పట్టుకునేలా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గుర్తుతెలియని దుండగులు షాపు తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి, స్టాక్ రూమ్‌లో భద్రపరిచిన విలువైన అధునాతన మొబైల్ ఫోన్లు చోరీ జరిగినట్లు యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరిస్తున్నారు. షాపు పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-మొదటి పేజీ తరువాయి



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై గురువారం ఎర్రమంజిల్ జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టులతో పాటు జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన ప్రయోజనాలు అందిస్తామని చెప్పారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల విడుదల వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రాజెక్టుల పూర్తి దిశగా చర్యలు చేపడుతు న్నామని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లా భవిష్యత్తును మార్చే కీలక ప్రాజెక్టుగా నిలుస్తుందని, పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు పాత ఆయకట్టును స్థిరీకరించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, సాగునీటి విస్తరణే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రధాన లక్ష్యాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. రైతుల అభ్యున్నతి కోసం అవసరమైన ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితిని చూసి చలించిపోయాన

-తుమ్మల నాగేశ్వరరావు..



జూన్ 11 వార్త సాక్ష్యం

ఖమ్మం నగరంలో లైంగికదాడి గురై తీవ్ర గాయాలతో హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతున్న మైనర్ బాలికను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితిని చూసి తుమ్మల చలించిపోయారు. నిమ్స్ డైరెక్టర్ రాహుల్ తో తుమ్మల మాట్లాడారు బాలికకు అందుతున్న వైద్య చికిత్సల వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఎటువంటి పరిస్థితి ఎదురైనా ముందు తనకు తెలియజేయాలని తుమ్మల నిమ్స్ డైరెక్టర్ కు సూచించారు.బాలిక తల్లిదండ్రులతో తుమ్మల మాట్లాడి ధైర్యం చెప్పారు తాను అండగా ఉంటానని ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల సహాయం అందిస్తానని తెలిపారు. ఐసిడిఎస్ అధికారులతో మాట్లాడిన తుమ్మల బాలికతో పాటు బాలిక తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని తుమ్మల నిమ్స్ ఆధికారులకు తెలిపారు.

# బాలసదనంలోని చిన్నారి ని కేరళ రాష్ట్రానికి చెందిన దంపతులకు అప్పగింత

జూన్ 11 వార్త సాక్ష్యం



కామారెడ్డి జిల్లాలోని బాలసదనం నుండి ఒక చిన్నారిని అంతర్‌రాష్ట్ర దత్తత ప్రక్రియ ద్వారా కేరళ రాష్ట్రానికి చెందిన దంపతులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో దత్తతగా అప్పగించారు. ఈ కార్యక్రమంలో బాలసదనంలో సంరక్షణ పొందుతున్న చిన్నారి శాంతను కేరళ రాష్ట్రానికి చెందిన దంపతులు సుర్జన్ మరియు వీణీర్హా దత్తత తీసుకున్నారు. దత్తత అనంతరం చిన్నారికి అద్వికా పి.ఎస్. అనే కొత్త పేరు పెట్టారు. చిన్నారి సంక్షేమం, భవిష్యత్ అభివృద్ధి మరియు కుటుంబ వాతావరణంలో పెరిగే అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో చట్టబద్ధమైన అన్ని నిబంధనలను అనుసరించి దత్తత ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

# మారుమూల పల్లెలకూ ఆర్టీసీ సేవలను విస్తరించాలి

జూన్ 11 వార్త సాక్ష్యం

విద్యార్థులకు, ప్రజలకు, రైతులకు రవాణా వసతి మెరుగుపర్చేందుకు వీలుగా మారుమూల ప్రాంతాలకు సైతం ఆర్టీసీ సేవలను విస్తరించాలని, ప్రజలు రాకపోకలు సాగించే రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండడం లేదని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడం, ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం ప్రజల నుండి విజ్ఞప్తులు రావడాన్ని దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఐ.డీ.ఓ.సీలో ఆర్టీసీ అధికారులు, మండల పరిషత్ అధికారుల(ఎం.పీ.ఓ)తో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల పరిధిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అవసరమైన మారుమూల గ్రామాలు, తండాల వివరాలను ఎం.పీ.ఓల ద్వారా సేకరించి, ఆ జాబితాను ఆర్టీసీ అధికారులకు అందజేయించారు. ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఆయా ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల రాకపోకలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడపడం వల్ల అటు ప్రజలకు రవాణా సౌలభ్యం ఏర్పడడంతో పాటు ఆర్టీసీ సంస్థకు కూడా తగిన ఆదాయం సమకూరుతుందని అన్నారు.





ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయని, ఖరీఫ్ సీజన్ పంటలు విత్తుకునేందుకు రైతులు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందుల కోసం రాకపోకలు సాగిస్తారని, ప్రజలు తమ దైనందిన అవసరాల కోసం రవాణా వసతిపై ఆధారపడతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా నివాస ప్రాంతాలు, మారుమూల గ్రామాలకు కొత్తగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపించాలని, అవసరమైన చోట ప్రయాణికులు, ప్రజల రద్దీని బట్టి బస్సు ట్రిప్పుల సంఖ్యను పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఎం.పీ.ఓలు ప్రతిపాదించిన జాబితాను పరిశీలించి, అవసరం ఉన్న అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కొత్తగా ఏర్పడిన నివాస ప్రాంతాల ప్రజలకు కూడా రవాణా వసతి ఉండాలన్నారు. ప్రతిపాదిత రూట్లలో వచ్చే సోమవారం నుండి ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని, పక్షం రోజుల తరువాత తాను మరోమారు సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఆర్టీసీ ఆర్.ఎం మూర్తి, డిప్యూటి ఆర్.ఎం మధుసూదన్, డిపో-1 మేనేజర్ ఆనంద్, అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

# లే అవుట్ ఓపెన్ స్పేస్‌లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు

జూన్ 11 వార్త సాక్ష్యం

లే అవుట్ ప్లాట్లకు సంబంధించిన ఓపెన్ స్పేస్‌లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తూ ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మండల పంచాయతీ అధికారుల (ఎం.పి.ఓలు)తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లే అవుట్‌లలో ప్రజా అవసరాల కోసం 10 శాతం మేరకు కేటాయించబడిన ఓపెన్ స్పేస్‌లు, పార్కులు, ఇతర సామూహిక వినియోగ స్థలాలను పరిరక్షించడం అధికారులు, స్థానిక సంస్థల బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎం.పీ.ఓలను ఆదేశించారు. పలుచోట్ల ఓపెన్ స్పేస్ లలో నిర్మాణాలు జరుగుతున్నాయని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని, సంబంధిత ఎం.పీ.ఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టే వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినా, అవకతవకలకు ఆస్కారంకల్పించినా సంబంధిత మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులపై వేటు తప్పదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి మండలంలో లే అవుట్ ఓపెన్ స్పేస్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలు లేదా అనధికార నిర్మాణాలు గుర్తిస్తే వెంటనే నోటీసులు జారీ చేసి, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.



కాగా, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాములు, తేళ్ళు, ఇతర విష కీటకాల బారిన పడి విద్యార్థులు ప్రమాదాలకు లోను కాకుండా బడులు, అంగన్వాడి సెంటర్ల పరిసరాలలో పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు వంటివి ఉన్నట్లయితే వెంటనే వాటిని శుభ్రం చేయించాలని అన్నారు. సర్పంచ్ లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వాములు చేస్తూ అవసరమైతే శ్రమదానం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా నిరుపయోగంగా పాడుబడిన బావులు ఉంటే, తక్షణమే వాటిని పూడ్చివేయించాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర పరిసరాల వల్ల ఎక్కడైనా విద్యార్థులు ఎవరైనా ప్రమాదానికి గురైతే సంబంధిత ఎం.పీ.ఓలు, పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

# నన్నెవరూ ఏమిచేయలేరు..!

-డబ్బులు ఎగనామం పెట్టే ఆలోచనలో ఆర్పీ

జూన్ 11 వార్త సాక్ష్యం

వేములవాడ ప్రాంతం గాంధీనగర్ లోని ఓ మహిళా సంఘం ఆర్పీ వ్యవహారశైలి ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న స్త్రీనిధి రుణాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అట్టి ఆర్పీ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రూపు సంఘ సభ్యుల పేర్లపై తీసుకున్న రుణాల లెక్కల్లో ఒక్క గ్రూపులోనే 13 లక్షల రూపాయలు అవినీతికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మిగతా గ్రూపు లలో కూడా డబ్బులు సుమారు 28 లక్షల రూపాయలు తన స్వంతానికి వాడుకోవడం తో సంఘ సభ్యులు పలుమార్లు ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. రుణాల పంపిణీ, వసూళ్లు, ఖాతాల నిర్వహణలో పారదర్శకత లేకపోవడంతో సభ్యుల్లో అసంతృప్తి పెరుగుతోంది. కొందరు సభ్యులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేక పోతున్నారు.విచారణ చేపట్టిన స్త్రీనిది సంబంధిత అధికారులు ఇప్పట ివరకు సంబంధిత ఆర్పీ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రూపుల నుండి ఎంత డబ్బులు అవినీతికి పాల్పడిందో సమాచారాన్ని గోప్యంగానే ఉంచారు. మరోవైపు అధికారుల సూచనలు, నిబంధనలను కూడా ఆర్పీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధికారుల పర్యవేక్షణను సైతం లెక్కచేయడం లేదని సభ్యులు చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో నమ్మకం పెంచాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తులే ఇలాంటి ఆరోపణలకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి నిజానిజాలు తేల్చాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. ఆర్పీ ని విధులనుండి తప్పిస్తే అవినీతికి పాల్పడిన సొమ్ము ప్రభుత్వానికి జమచేయవలిసి న అవసరం ఉండదని భావిస్తున్నట్టు సంఘ సభ్యులు ఆరోపిస్తున్నారు డబ్బులు జామచేయ కపోతే నన్నెవరూ ఏమి చేయలేరు



అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నదని అధికారులంటే చిన్నచూపని పలువురు సంఘ సభ్యులు చర్చించుకు ంటున్నారు.

# భద్రాచలంలోని లాడ్జీలు, బస్టాండ్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

జూన్ 11 వార్త సాక్ష్యం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు తెల్లవారుజామున 12.30 గంటల నుండి 5.00 గంటల వరకు భద్రాచలంలోని లాడ్జీలు, బస్టాండ్లోపోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అనుమానిత వ్యక్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల ధ్యేయంగా సోదాలు చేపట్టామని డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు. భద్రాచలం పట్టణంలోని మొత్తం 62 లాడ్జిలతో పాటు స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఈ తనిఖీలు కొనసాగాయి. ఫింగర్ ప్రింట్ డివైస్లులు, డాగ్ స్క్వాడ్ బృందాలతో లాడ్జిలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సోదాల సమయంలో లాడ్జిల్లా యజమానులు, మేనేజర్లు, సిబ్బంది యొక్క పూర్తి వివరాలు సేకరించి, లాడ్జిలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలి ంచారు. సీసీ టీవీ ఫుటేజ్ కనీసం 2 నెలల పాటు బ్యాకప్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహ కులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, లాడ్జి వెలుపల రహదారిపై వచ్చి పోయే వాహనాల కదలికలను స్పష్టంగా రికార్డు అయ్యేలా కెమెరాలను రోడ్డు వైపు



అమర్చాలని ఆదేశించారు. పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని వెల్లడించారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించినట్లయితే పోలీస్ వారికి తెలియజ ేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం చిన్నారిపై అఘాయిత్యం అత్యంత దారుణం

-శాంతిభద్రతల వైఫల్యానికి సజీవ సాక్ష్యం...
-నిమ్స్‌లో బాధితురాలికి బీజేపీ నేతల పరామర్శ..
-ప్రభుత్వ నిర్లక్ష్యంపై ధ్వజం...

జూన్ 11 వార్త సాక్ష్యం

హైదరాబాద్:ఖమ్మంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన పైశాచిక అత్యాచార ఘటన సభ్యసమాజాన్ని తలదించుకునేలా చేసిందని, రాష్ట్రంలో కుప్పకూలిన శాంతిభద్రతలకు ఇది సజీవ సాక్ష్యమని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. దారుణానికి గురై ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకుల బృందం పరామర్శించింది. ఈ బృందంలో రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా ప్రభారీ బద్దం మహిపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్,నంబూరి రామ లింగేశ్వరరావు తదితరులు ఉన్నారు. నేరుగా ఆసుపత్రికి చేరుకున్న వీరు బాలిక పరిస్థితిని చూసి తీవ్రంగా చలించిపోయారు. అభం శుభం తెలియని పసికందు రెండు చేతులు విరిగిపోయి, తిరిగి నడవలేని దీనస్థితిలో ఉండటం హృదయ విదారకమని, ఆ పాప తిరిగి సాధారణ స్థితికి రావడం కష్టమని వైద్యులు చెబుతుండటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. అనంతరం నిమ్స్ వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి, బాలిక ప్రాణాలను కాపాడేందుకు ఎటువంటి లోటు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు. ఇంత ఘోరం జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అమానవీయంగా ఉందని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ ఆ పేద కుటుంబానికి కనీస పట్టింపు లేకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్ష నేతలు వస్తున్నారంటే వంద మంది పోలీసులను మోహరించడంపై ఉన్న శ్రద్ధ, ఆ పసిపాపకు ఉచితంగా మందులు ఇప్పించడంపై ప్రభుత్వానికి లేకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పౌరులను కాపాడాల్సిన సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎక్స్ ఖాతా, వెబ్‌సైట్ హ్యాక్ అవ్వడమే ఈ ప్రభుత్వ చేతకానితనానికి అద్దం పడుతోందని నేతలు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు ఐదారు పోక్సో కేసులు నమోదవుతున్నాయని, వికారాబాద్ జిల్లాలోని యాలాల్, బొంరాస్‌పేట్, బషీరాబాద్, మోమిన్‌పేటతో పాటు నిర్మల్‌లో జరిగిన వరుస దాడులే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్సీఆర్బీ డేటా ప్రకారమే 2024లో 2200గా ఉన్న పిల్లలపై దాడుల కేసులు, ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2025 నాటికి ఏకంగా 2400కు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అమానుష ఘటనకు పాల్పడిన నిందితుడు గౌస్ పాషాకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని నేతలు ఆరోపించారు. గతంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు ఉండగా, ఇప్పుడు మంత్రి తుమ్మల అండతోనే రెచ్చిపోతున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో బోనకల్, చింతకాని, ఖమ్మం టౌన్‌లో కేవలం మూడు నెలల వ్యవధిలోనే ఇలాంటి ఘటనలు మూడు జరిగినా పాలకులు పట్టించుకోలేదని, బాధితులను బెదిరించి బయటకు రాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపై ఇలాంటి ఘటనలను బీజేపీ ఏమాత్రం సహించదని హెచ్చరించారు. తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి ఈ దారుణానికి పాల్పడిన మృగాలను ఉరితీయాలని, అప్పుడే ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడతారని డిమాండ్ చేశారు. అలాగే, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు, బాలిక పూర్తిగా కోలుకునే వరకు అయ్యే శస్త్రచికిత్సలు, ఉచిత వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరించాలని నేతలు స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని బీజేపీ నేతలు భరోసా ఇచ్చారు.



# ఖమ్మం సాగునీటి ప్రాజెక్టులపై తుమ్మల ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి అవసరాలను తీర్చి, వ్యవసాయ అభివృద్ధికి బాటలు వేసే కీలక ప్రాజెక్టుల పూర్తికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల సమస్యలను ఇప్పటికే లేఖ ద్వారా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా. తాజాగా గురువారం హైదరాబాద్ జలసౌధలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నీటి పారుదల అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం ఇంచార్జీ మంత్రి వాకటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.సమావేశంలో జిల్లాలో సాగునీటి విస్తరణ, వ్యవసాయాభివృద్ధి, నీటి భద్రతకు కీలకమైన సీతమ్మసాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు, సీతారామ ఎత్తిపోతల పథకంలోని జూలూరుపాడు టన్నెల్, వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ, పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ, ఎస్ఆర్ఎల్‌పీ ప్యాకేజీ--10 భూసేకరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు.

-సీతమ్మసాగర్‌కు అనుమతుకు అడ్డంకులు...

36.57 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మితమవుతున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు సుమారు 60 శాతం పూర్తయ్యాయని, అయితే ఎన్‌జీటీ వ్యవహారం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో పనులు నిలిచిపోయాయని మంత్రి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు 282 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్‌జీటీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

-జూలూరుపాడు టన్నెల్‌కు ప్రాధాన్యం...

సీతారామ ఎత్తిపోతల పథకంలో కీలక భాగమైన జూలూరుపాడు టన్నెల్ పనులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ పనులు పూర్తయితే ఇల్లందు, ఖమ్మం, పాలేరు ప్రాంతాలకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని మంత్రి వివరించారు. భూసేకరణ, అటవీ శాఖ అనుమతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

-వెంకమ్మ చెరువు కాలువకు రూ.8 కోట్లు...

2008లో ప్రారంభమైన వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ ఇంకా పూర్తికాకపోవడంతో గిరిజన రైతులు, ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 72 ఎకరాల భూమిని రైతులు ఇచ్చేందుకు అంగీకరించిన నేపథ్యంలో భూసేకరణ కోసం రూ.8 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలువ పూర్తయితే ఐదు మైనర్ ఇరిగేషన్ చెరువులు నిండి పరిసర గ్రామాలకు ప్రయోజనం చేకూరనుంది.

-పెద్దవాగు పునరుద్ధరణకు నిధులు...

గత ఏడాది జూలైలో దెబ్బతిన్న పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు ఇంకా పూర్తి కాలేదని, ఇందుకు అవసరమైన రూ.3.20 కోట్ల ఆర్థిక అనుమతి ఫైనాన్స్ శాఖ వద్ద పెండింగ్‌లో ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేయాల్సిన రూ.16 కోట్ల వాటాను త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షలోనూ ఈ అంశంపై అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు.

-సత్తుపల్లి ట్రంక్ కాలువకు 74 ఎకరాలే అడ్డంకి...

యాటలకుంట టన్నెల్--సత్తుపల్లి ట్రంక్ కాలువ పనుల్లో భాగంగా నాగుపల్లి గ్రామ పరిధిలో 74 ఎకరాల భూసేకరణ కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వివరించారు. దీనిపై



స్పందించిన మంత్రి తుమ్మల, న్యాయపరమైన సమస్యలను త్వరగా పరిష్కరించి భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. కేవలం ఈ 74 ఎకరాల భూమి సేకరణ పూర్తయితే ఈ సాగు సీజన్‌లోనే లక్ష ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

-రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలి...

జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను రెండు నెలల్లో పూర్తి చేసి సంబంధిత శాఖలకు భూములను అప్పగించాలని మంత్రి తుమ్మల స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణ పనుల్లో జాప్యానికి తావులేకుండా అధికారులు, కాంట్రాక్టు సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో సాగునీటి రంగానికి వ్యూహాత్మక ప్రాధాన్యం ఉన్న ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు నీరందడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకత పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

# దోమకొండలో ఊరడమ్మకు బోనాలు సమర్పించిన గడికోట వారసులు

జూన్ 11 వార్త సాక్ష్యం

కామారెడ్డి జిల్లా దోమకొండ కోట సంస్థాన వారసులు కామినేని అశోక్ శోభన అనిల్ దంపతులు గురువారం దోమకొండ మండల కేంద్రంలోని ఊరడమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గత నాలుగు నెలల క్రితం గ్రామంలో ఉడమ ఉత్సవాల కోసం గ్రామస్తులకు సహకరించిన గడికోట వారసులు ప్రత్యేక బోనాలను అమ్మవారికి సమర్పించాలని ఉద్దేశం తో ఆనంద్ భవన్ నుండి తప్పు వాయిద్యాలతో అలంకరించిన బోనాలను భక్తి శ్రద్ధలతో కూరులమ్మకు సమర్పించారు. ఈ కార్యక్రమాలలో గడికోట వారసులు దంపతులుతో పాటు పలువురు విదేశీయులు రావడం తో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని అనిల్ అన్నారు. దోమకొండ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న పనులను విదేశీ పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ ఐరన్ నరసయ్య ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి తీగల తిరుణలగౌడ్ తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# టెట్ అభ్యర్థులకు ప్రయాణ పరీక్ష

-సమీప కేంద్రాలు ఉన్నా 150-200 కి.మీ దూరంలో కేటాయింపు

జూన్ 11 వార్త సాక్ష్యం

తెలంగాణ టెట్-2026 అభ్యర్థులకు ప్రయాణ పరీక్షగా మారింది. టెట్ -2026 తొలి విడత ఈ నెల 16 నుంచి 22వ తేదీ వరకు జరగుతుంది. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాల కేటాయింపు అభ్యర్థులకు ఆందోళనకరంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా పేపర్-1, పేపర్-2లకు కలిపి మొత్తం 1.37 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వీరి కోసం 16 జిల్లాల్లో 61 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వారం రోజుల పాటు రోజుకు రెండు విడతలుగా పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే పరీక్షా కేంద్రాల కేటాయింపుపై పెద్ద ఎత్తున అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ నివాస ప్రాంతాలకు సమీపంలో పరీక్షా కేంద్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ... 150 నుంచి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న కేంద్రాలను కేటాయించారని ఆరోపిస్తున్నారు. దీంతో పరీక్షకు హాజరయ్యేందుకు అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి రావడం వల్ల అదనపు ఖర్చులు, సమయాభావం, వసతి సమస్యలు తలెత్తుతున్నాయని అభ్యర్థులు వాపోతున్నారు. ముఖ్యంగా మహిళా అభ్యర్థులు, చంటి పిల్లల తల్లులు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే నిరుద్యోగులు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. పరీక్ష ఉదయం పూట జరిగే కేంద్రాలకు హాజరు కావాలంటే ముందు రోజే బయలుదేరి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. కొన్ని జిల్లాల్లో పరీక్షా కేంద్రాలు ఉన్నప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా దూర ప్రాంత కేంద్రాలను కేటాయించడం పట్ల అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రాల కేటాయింపులో పారదర్శకత పాటించాలని, సాధ్యమైనంత వరకు సమీప జిల్లాల్లోనే కేంద్రాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల కోసం టెట్ నిర్వహించడం స్వాగతించదగ్గ విషయమే అయినప్పటికీ, కేంద్రాల కేటాయింపులో అభ్యర్థుల సౌకర్యాన్ని పరిగణనలోకి తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సమీప జిల్లాల్లో ఖాళీ కేంద్రాలు ఉన్నప్పటికీ సుదూర ప్రాంతాలకు కేటాయించడం వెనుక కారణాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు. సాంకేతిక కారణాలు, కేంద్రాల పరిమిత సంఖ్య వల్ల ఇలా జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నప్పటికీ, సాధ్యమైనంత వరకు సమీప కేంద్రాల్లోనే పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పరీక్షల నిర్వహణలో సౌకర్యవంతమైన ఏర్పాట్లు ఉంటేనే తాము ప్రశాంతంగా పరీక్షలు రాయగలుగుతామని అభ్యర్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ అంశాన్ని పునః సమీక్షించి అభ్యర్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్రాల మార్పునకు అవకాశం కల్పించాలని నిరుద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# జనగణన - 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

-రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా జనగణన విజయవంతంగా పూర్తి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



జూన్ 11 వార్త సాక్ష్యం

జనగణన -2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతం గా నిర్వహించడం జరిగిందని, ఈ ప్రక్రియలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. జనగణన-2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9న ముగిసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 12 మండలాలు, 2 మున్సిపాలిటీల్లో జనగణన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. 1,126 హౌస్ లిస్టింగ్ బ్లాకులు, 1,025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్‌వైజర్లు పాల్గొని, జిల్లా వ్యాప్తంగా 2 లక్షలకు పైగా జనగణన గృహాలు లెక్కించారని అన్నారు. జనగణన మొదటి దశలో చేపట్టిన గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం, 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న జనాభా గణనకు ప్రాథమిక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు.అలాగే మొదటి దశ జనగణనలో భాగంగా వచ్చే నెలలో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన రెవెన్యూ గ్రామాల వారీ మౌలిక సదుపాయాలు, సౌకర్యాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ స్థాయి అధికారుల ద్వారా సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. జనగణన కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయడంలో సహకరించిన ఛార్జ్ అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# బిజినెస్

## హైదరాబాద్‌లో థియోమ్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్




హైదరాబాద్

హైదరాబాద్‌లో మరో అమెరికా కంపెనీ కొలువు తీరింది. పలు రంగాలకు చెందిన కంపెనీలకు కృత్రిమ మేధ (ఏఐ), డేటా సెక్యూరిటీ సేవలందించే 'థియోమ్' హైదరాబాద్ గచ్చిబౌలిలో తన గ్లోబల్ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రం ద్వారా కంపెనీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తన క్లయింట్ కంపెనీలకు అధునాతన డేటా సెక్యూరిటీ, క్లౌడ్ ప్రొటెక్షన్, ఏఐ ఆధారిత ఎంటర్‌ప్రైజ్ సేవలు, ఉత్పత్తులను అందించనుంది. 'మా అంతర్జాతీయ వ్యాపార విస్తరణలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ కేంద్రం ఒక మైలురాయి' అని థియోమ్ సీఈఓ నవీంద్ర యాదవ్ చెప్పారు. ప్రస్తుతం ఈ కేంద్రంలో 50 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా ఏడాది చివరికి మరో 50 మందిని నియమించుకోనున్నట్టు యాదవ్ తెలిపారు.

## ఎంఎఫ్‌ల్లోకి తగ్గిన నిధుల ప్రవాహం

ముంబయి

స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి నిధుల ప్రవాహం భారీగా తగ్గింది. ఈ ఏడాది మే నెలలో ఈ విభాగంలోకి రూ.22,908 కోట్ల నిధులు మాత్రమే వచ్చాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) వెల్లడించింది. ఈ ఏడాదిలో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. గడిచిన ఏప్రిల్‌లో రూ.38,440 కోట్లు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి రాగా.. ఆ నెలతో పోలిస్తే నిధుల ప్రవాహం 40 శాతం తగ్గుముఖం పట్టింది. గత కొన్ని కొన్ని నెలలుగా స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతుండడంతో ఈ పరిస్థితి నెలకొంది. మొత్తంగా మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నుంచి మే నెలలో రూ.64,131 కోట్ల నిధులు తరలిపోగా.. అందుకు ప్రధాన కారణం డెట్ ఆధారిత ఫండ్స్ కేటగిరీ నుంచి ఏకంగా రూ.96,948 కోట్ల పెట్టుబడులు ఉపసంహరణకు గురికావడమే. అదే విధంగా ఏప్రిల్‌లో భారీగా నిధులను ఆకర్షించిన గోల్డ్ ఈటిఎఫ్‌ల నుంచి కూడా మే నెలలో రూ.725 కోట్ల నిధులుబయటకు వెళ్లిపోయాయి. ఈక్విటీ విభాగంలో పరిశీలిస్తే. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి అత్యధికంగా రూ.5,175 కోట్లు రాగా, స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.4,945 కోట్లు, మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.4,385 కోట్లు చొప్పున పెట్టుబడులు వచ్చాయి. అయితే డివిడెండ్ ఈల్డ్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్ మాత్రం అవుట్ ఫ్లోలను ఎదుర్కొన్నాయి.



ఈ పరిణామాల నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ మొత్తం నిర్వహణ ఆస్తుల విలువ (ఏయుఎం) అంతకుముందు నెలలోని రూ.81.92 లక్షల కోట్ల నుండి మే చివరినాటికి రూ.81.6 లక్షల కోట్లకు స్వల్పంగా క్షీణించింది.

## కేంద్రం గుడ్ న్యూస్.. ఆ పెట్రోల్‌పై ఎక్సైజ్ డ్యూటీ ఎత్తివేత

ఇంటర్నెట్ డెస్క్:

ఇథనాల్ కలిపిన పెట్రోల్‌పై కేంద్రం ఎక్సైజ్ డ్యూటీని ఎత్తివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 22 శాతం నుంచి 30 శాతం వరకు ఇథనాల్ కలిపిన పెట్రోల్‌కు ఈ మినహాయింపు వర్తిస్తుందని అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. బ్యూరో ఆఫ్ ఇండియన్‌స్టాండర్డ్స్(BIS) ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఇంధనాలకు ఎక్సైజ్ డ్యూటీని పూర్తిగా మినహాయించినట్లు అందులో పేర్కొంది.ముడి చమురు దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించి, దేశీయంగా లభించే బయో ఇంధనాలకు ఊతమివ్వాలనే వ్యూహంతో కేంద్రం ఈ ముందడుగేసింది. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం.. బీఐఎస్ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఇథనాల్ పెట్రోల్ మిశ్రమాలకు ఇకపై ఎక్సైజ్ సుంకమేమీ ఉండదు. ఈ రాయితీలతో మార్కెట్లో ఇథనాల్ ఆధారిత ఇంధనాల లభ్యత పెరగడం సహా రానున్న కాలంలో వాహనదారులపై ధరల భారమూ తగ్గే అవకాశముంది. పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులపై విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం, స్థానిక రైతులకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా కేంద్రం ఈ మినహాయింపులిచ్చినట్టు తెలుస్తోంది.అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో గత మార్చి నెలాఖర్లో పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని తగ్గించింది కేంద్రం. అయితే పశ్చిమా సియాలో కొనసాగుతున్న ఉద్రికత్తలతో ఇంధన సరఫరాలపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో డీజిల్ ఎగుమతులపై లీటర్‌కు రూ.21.5, విమాన ఇంధనం ఎగుమతులపై లీటర్‌కు రూ.29.5 చొప్పున కేంద్రం సుంకాలు విధించింది. కాగా.. మే 15 నుంచి భారత్‌లో చమురు కంపెనీలు 4 సార్లు ఇంధన ధరలను పెంచిన సంగతి తెలిసిందే.ఇక.. మొన్నటి వరకు శాంతిరాగం వినిపించిన అమెరికా.. ఇరాన్‌పై మళ్లీ దాడులకు దిగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన సంక్షోభం మొదలైంది. హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఆయిల్ ట్యాంకర్లపైనా మిసైల్ దాడులు జరిగాయి. ఈ నేపథ్యంలో ఇంధన ధరలకు మరోసారి రెక్కలొచ్చే అవకాశముందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.




## ఆస్ట్రేలియా జట్టులో భారత సంతతి క్రికెటర్.. ఎవరీ నిఖిల్?

ఇంటర్నెట్ డెస్క్:

నిఖిల్ చౌదరి.. ఆస్ట్రేలియా తరఫున అరంగేట్రానికి సిద్ధంగా ఉన్న భారత సంతతి ఆల్‌రౌండర్. అతడికి బంగ్లాదేశ్‌తో జరగనున్న టీ20 సిరీస్ కోసం ఎంపిక చేసిన ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కింది. జూన్ 17 నుంచి ప్రారంభం కానున్న ఈ సిరీస్‌లో అతడికి తుది జట్టులో చోటు లభిస్తే.. 6 దశాబ్దాల తర్వాత ఆసీస్‌కు ప్రాతినిధ్యం వహించిన తొలి భారత సంతతి క్రికెటర్ అవుతాడు. అంతకుముందు సెల్లార్స్ అనే ఇండియన్. కంగారూ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.30 ఏళ్ల నిఖిల్ ఢిల్లీలో జన్మించాడు. కుడిచేతి వాటం బ్యాటర్, లెగ్ స్పిన్ బౌలర్‌గా ఆల్‌రౌండ్ పాత్ర పోషిస్తున్న నిఖిల్.. టీమ్ఇండియా ప్రస్తుత వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 ఓపెనర్ అభిషేక్ శర్మలతో పాటు భారత్‌లో యూత్ క్రికెట్ ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్‌తో ట్రయల్స్‌లోనూ పాల్గొన్నాడు. 2017లో హరియాణా తరఫున లిస్ట్-ఏ, టీ20లలో అరంగేట్రం కూడా చేశాడు. 2020లో తన మామను కలిసేందుకు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్‌కు వెళ్లిన నిఖిల్.కరోనా నేపథ్యంలో విధించిన ఆంక్షల కారణంగా అక్కడే ఉండిపోయాడు. ఆ తర్వాత అక్కడే క్రికెట్ కెరీర్‌ను కొనసాగించాలని నిర్ణయిం చుకున్నాడు. ప్రారంభ రోజుల్లో జీవనోపాధి కోసం మెక్సికన్ రెస్టారెంట్‌లో పనిచేయడంతో పాటు పోస్టుమ్యాన్‌గానూ పనిచేశాడు నిఖిల్.ఆసీస్ మాజీ ఆల్‌రౌండర్ జేమ్స్ హోప్స్ సిఫార్సు మేరకు అతణ్ని బిగ్‌బాష్ లీగ్ జట్టు హోబర్ట్ హరికేన్స్ ఎంపిక చేసుకుంది. 2023-24 సీజన్ నుంచి హరికేన్స్ జట్టులో రెగ్యులర్ ఆటగాడిగా ఉంటూ ఆ జట్టు తరఫున 32 మ్యాచ్‌లు ఆడి 693 పరుగులు చేసి, 9 వికెట్లు పడగొట్టాడు. ఆ సీజన్‌లో అతను లీగ్ గెలిచిన హరికేన్స్ 2024-25 జట్టులోనూ సభ్యుడిగా ఉన్నాడు. ఇటీవలి బీబీఎల్ టోర్నమెంట్‌లో అతను 12 ఇన్నింగ్స్‌లలో 153.50 స్ట్రైక్ రేట్, 30.7 సగటుతో 307 పరుగులు చేశాడు. వాస్తవానికి నిఖిల్ ఇంకా ఆస్ట్రేలియా పౌరసత్వం పొందలేదు. అయినప్పటికీ.. శాశ్వత నివాస హోదా కలిగి ఉండటంతో ఐసీసీ నిబంధనల ప్రకారం.. అంతర్జాతీయ జట్టు తరఫున ఆడేందుకు అర్హత సాధించాడు. కాగా.. ఆసీస్ తరఫున ఆడిన చివరి భారత సంతతి క్రికెటర్ రెక్స్ సెల్లార్స్. అతడు 1964లో కోల్‌కతాలో భారత్‌తో జరిగిన టెస్టులో ఆడాడు.




## పీవీ సింధుకు కోచ్‌గా మారిన భర్త వెంకట దత్త సాయి

స్పోర్ట్స్ డెస్క్:

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు భర్త వెంకట దత్తసాయి అనుకోకుండా కోచ్‌గా మారారు. వృత్తిరీత్యా ఆయన డేటా సైంటిస్ట్. కానీ, సింధు కోసం కాసేపు కోచ్‌గా మారి తన భార్యకు మద్దతుగా నిలిచాడు. ఇదే విషయాన్ని పీవీ సింధు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేసుకుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో తనకు ఎదురైన అనుభవాన్ని సింధు వెల్లడించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే...ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో పీవీ సింధు మరో భారత షట్లర్ ఇషారాణి బారువాపై 22-20, 21-12 తేడాతో విజయం సాధించింది. ఈ సందర్భంగా తనకు ఎదురైన అనుభవాన్ని సింధు తెలియజేసింది. 'నాకు ఉదయం నుంచి ఒంట్లో అంతగాబాగోలేదు.అలాంటి సమయంలో మనోధైర్యం అవసరం అనిపించింది. నాకు తెలిసిన వారితో గొప్ప ఎనలిస్ట్‌ను పిలిచాను. మా ఇద్దరికి ఒకరే కోచ్ కావడంతో.. నేను కోచ్‌ను పిలిచి ఇషాను ఇబ్బంది పెట్టాలనుకోలేదు. దీంతో నా భర్త దత్తసాయికి ప్రమోషన్ ఇచ్చి.. ఆయనను కోచ్‌గా పరిచయం చేశాను' అని సింధు పోస్టులో రాసుకొచ్చింది. నిజం చెప్పాలంటే.. నాకు ఈ కోచ్ వద్దు బాబోయ్ అనేంతగా బాగా ప్రోత్సహించారు. అయితే, రిఫరీ నుంచి రెండు హెచ్చరికలు అందుకొన్నా. కార్డు లేకుండానే ఎలాగోలా దీన్నుంచి బయటపడ్డాం. రెండో గేమ్ ప్రారంభ మయ్యే సరికి ఇషాను సరిగ్గా అంచనా వేయగలి గాను. భర్త క్రీడాభిమాని అయితే. ఇలాంటి అత్యవసర సమయాల్లో సాయపడుతుంది' అని పీవీ సింధు పోస్టు పెట్టింది. ఆమె చేసిన పోస్టు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో ఈ విజయంతో క్వార్టర్ ఫైనల్స్ బెర్త్ ను ఖరారు చేసుకుంది. ఇషారాణి బారువాను ఓడించడానికి పీవీ సింధుకు 42 నిమిషాలు పట్టింది. ఉత్కంఠభరితంగా సాగిన మొదటి సెట్‌ను అతి కష్టం మీద గెలుచుకుంది. రెండవ గేమ్‌లో బరువాను తిరిగి పుంజుకో నివ్వకుండా చివరకు విజయం సాధించింది. ఈ ఏడాది సింధుకు ఇది ఐదో క్వార్టర్ ఫైనల్.




# స్పోర్ట్స్

## విలాసవంతమైన ఇంట్లోకి శ్రేయస్ అయ్యర్.. అద్దె ఎంతో తెలిస్తే..



భారత టీ20 జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ముంబైలో ఓ విలాసవంతమైన నివాసాన్ని అద్దెకు తీసుకున్నాడు. నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన వర్లీ లోని ప్రీమియం రెసిడెన్షియల్ టవర్‌లో మూడు సంవత్సరాల లీజ్ ఒప్పందంతో ఈ ఇంటిని అద్దెకు తీసుకున్నాడు. ఈ మొత్తం లీజ్ ఒప్పంద విలువ రూ.7.14 కోట్లు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్ ఈ విషయాన్ని వెల్లడించింది. వర్లీలోని విలాసవంతమైన ఆర్టేసియా ప్రాజెక్టులో ఉన్న ఈ అపార్ట్‌మెంట్ సుమారు 3,875 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. నాలుగు కార్లను పార్కింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది. ఈ ఒప్పందం ప్రకారం మొదటి సంవత్సరానికి నెలకు రూ.18.5 లక్షల అద్దె చెల్లించాలి. ఇక, రెండో సంవత్సరంలో అద్దె సుమారు 7 శాతం పెరిగి రూ.19.79 లక్షలకు చేరుకోనుండగా, మూడో సంవత్సరంలో అది రూ.21.18 లక్షలకు పెరుగుతుంది. మూడు సంవత్సరాల్లో మొత్తం రూ.7.14 కోట్లు అద్దెగా చెల్లించాలి.శ్రేయస్ అయ్యర్ ఇటీవలే భారత టీ20 జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు కెప్టెన్‌గా ఎంపికైన కొద్ది రోజులకే ముంబైలోని ఈ లగ్జరీ నివాసాన్ని అద్దెకు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. కాగా, అయ్యర్‌కు ఇప్పటికే ముంబైలో విలాసవంతమైన సొంత ఇల్లు ఉంది. 2020లో అయ్యర్ రూ.12 కోట్లతో నాలుగు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్‌ను కొనుగోలు చేశాడు.

# రూ.7 కోట్ల బడ్జెట్.. రూ.2 వేల కోట్ల వసూళ్లు.. ప్రపంచ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'అబ్సెషన్'




ప్రపంచ సినీ పరిశ్రమను ఆశ్చర్యపరుస్తూ ఓ చిన్న హారర్ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. యూట్యూబర్ నుంచి దర్శకుడిగా మారిన కర్రీ బార్కర్ తెరకెక్కించిన 'అబ్సెషన్' అనే మైక్రో-బడ్జెట్ చిత్రం అంచనాలను మించి భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. కేవలం 7 లక్షల 50 వేల డాలర్ల (సుమారు రూ.7 కోట్లు) బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమా, ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 200 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 1,913 కోట్లు) మైలురాయిని దాటి సరికొత్త రికార్డులు నెలకొల్పింది. దీంతో ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఫోకస్ ఫీచర్స్ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది.2026 మే 15న విడుదలైన 'అబ్సెషన్', జూన్ మొదటి వారం నాటికి ప్రపంచవ్యాప్తంగా సుమారు 224.7 మిలియన్ డాలర్ల నుంచి 234.5 మిలియన్ డాలర్ల (రూ.2150 కోట్ల నుంచి రూ.2243 కోట్లు) మధ్య వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇందులో అమెరికాలో (డొమెస్టిక్) సుమారు 152-161 మిలియన్ డాలర్లు, ఇతర దేశాల నుంచి (అంతర్జాతీయంగా) 73 మిలియన్ డాలర్లు ఉన్నాయి. ఫోకస్ ఫీచర్స్ బ్యానర్‌పై గతంలో వచ్చిన 'డౌన్‌టన్ అబ్బే' రికార్డును ఇది అధిగమించింది. అంతేకాకుండా, 2026లో ఇప్పటివరకు విడుదలైన హారర్ చిత్రాల్లో ఇదే టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచింది. భారత్‌లోనూ భారీ వసూళ్లు 'అబ్సెషన్' హవా కేవలం అంతర్జాతీయ మార్కెట్లకే పరిమితం కాలేదు. భారత బాక్సాఫీస్ వద్ద కూడా ఈ చిత్రం అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది. పెయిడ్ ప్రీమియర్‌లతో కలిపి కేవలం 12 రోజుల్లోనే ఇండియాలో రూ.50 కోట్ల గ్రాస్ మార్కును దాటింది. యూకే, ఫ్రాన్స్ సహా 56 అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఈ చిత్రం స్థిరమైన వసూళ్లను కొనసాగిస్తోంది. ఈ విజయం, తక్కువ బడ్జెట్‌తో తీసే ఒరిజినల్ కథలకు, వైరల్ అప్పీల్‌కు ఉన్న శక్తిని మరోసారి నిరూపించింది. కథ, సక్సెస్ వెనుక కారణాలుఈ సినిమా కథ విషయానికొస్తే, ఓ సాధారణ క్లర్క్ తాను ఇష్టపడిన అమ్మాయి ప్రేమను పొందేందుకు 'వన్ విష్ విల్లో' అనే అతీంద్రియ శక్తిని ఉపయోగిస్తాడు. కానీ, దానివల్ల ఊహించని భయంకరమైన పరిణామాలు ఎదురవుతాయి. హారర్, రొమాన్స్, థ్రిల్లర్ అంశాల కలయికతో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను, ముఖ్యంగా యువతను బాగా ఆకట్టుకుంది. ఎలాంటి భారీ ప్రచారం, స్టార్ పవర్ లేకుండా కేవలం మౌత్ టాక్‌తోనే ఈ సినిమా అద్భుత విజయం సాధించింది. హారర్ సినిమాల్లో చాలా అరుదుగా కనిపించే విధంగా, ఈ చిత్రం రెండో వారంలో మొదటి వారం కంటే 39% అధిక వసూళ్లు సాధించింది. నాలుగో వారాంతంలో కేవలం 7% డ్రాప్‌తో 25.6 మిలియన్ డాలర్లు వసూలు చేసి, ఒక హారర్ సినిమాకు ఇది ఆల్-టైమ్ రికార్డుగా నిలిచింది. పెట్టిన పెట్టుబడికి 300 రెట్లకు పైగా లాభాలు ఆర్జించి, 'పారానార్మల్ యాక్టివిటీ' వంటి చిత్రాల లాభదాయకతను కూడా మించిపోయింది.

## జయం రవి - ఆర్తి విడాకుల వివాదం.. మద్రాస్ హైకోర్టు ఆదేశం!

-పిల్లల స్కూల్ ఫీజులు, నిర్వహణ ఖర్చులకు జయం రవి పైసా కూడా ఇవ్వడం లేదన్న ఆర్తి


-రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని పిటిషన్

-మధ్యంతర భరణంపై రెండు వారాల్లోగా విచారణ పూర్తి చేయాలంటూ ఫ్యామిలీ కోర్టుకు హైకోర్టు ఆదేశం



కోలీవుడ్ స్టార్ హీరో జయం రవి, ఆయన భార్య ఆర్తిల విడాకుల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ వివాదంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. పిల్లల పోషణ, స్కూల్ ఫీజుల చెల్లింపు విషయంలో వీరి మధ్య ఉన్న వివాదంపై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.గత ఏప్రిల్ 2025 నుంచి జయం రవి తన పిల్లల స్కూల్ ఫీజులు, ఇతర నిర్వహణ ఖర్చులకు పైసా కూడా ఇవ్వడం లేదని ఆర్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనివల్ల పిల్లల చదువుకు, రోజువారీ అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అత్యవసర పిటిషన్‌ను విచారించిన హైకోర్టు... ఈ విషయాన్ని వెంటనే తేల్చాలని చెన్నై ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. వచ్చే రెండు వారాల్లోగా ఈ 'మధ్యంతర భరణం' పిటిషన్‌పై విచారణ పూర్తి చేసి, తగిన ఉత్తర్వులు ఇవ్వాలని స్పష్టం చేసింది. మరోవైపు, ఈ ఆరోపణలపై జయం రవి కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. సింగర్ కెనిషా తన నుంచి దూరమవుతున్నట్టు ప్రకటించినప్పటి నుంచి ఆర్తి తనను, తన స్నేహితులను మరింత వేధిస్తోందని ఆయన ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం హైకోర్టు ఆదేశాలతో బంతి మళ్లీ ఫ్యామిలీ కోర్టు పరిధిలోకి వచ్చింది. ఈ హై-ప్రొఫైల్ సెలబ్రిటీ విడాకుల కేసులో కోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందోనని అటు అభిమానులు, ఇటు తమిళ చిత్ర పరిశ్రమ ఆసక్తిగా గమనిస్తోంది.

## నా అసలు పేరు ఇది కాదు: పవన్ కల్యాణ్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 'పవర్ స్టార్' అనే పేరు ఒక బ్రాండ్. ఆయన నడక, నడిచే స్టైల్, మాట్లాడే తీరు.. ఇలా ప్రతి ఒక్కటి అభిమానులకు పూనకాలు తెప్పిస్తాయి. ఆయనే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. అయితే, ఆయన అసలు పేరు పవన్ కల్యాణ్ కాదు అనే విషయం మనలో చాలా మందికి తెలుసు. కానీ, ఆ పేరు ఆయనకు ఎలా వచ్చింది? దాని వెనుక ఉన్న అసలు కథ ఏంటి? అనే ఆసక్తికరమైన విషయాలను పవన్ కల్యాణ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో స్వయంగా పంచుకున్నారు. ఆ విశేషాలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.పవన్ కల్యాణ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసు కుంటూ."నేను పుట్టినప్పుడు మా ఇంట్లో బారసాల రోజు నాకు పెట్టిన అసలు పేరు 'శ్రీ కల్యాణ్ కుమార్'. కానీ, ఆ తర్వాత స్కూల్ రికార్డుల్లో చేర్చే సమయానికి ఆ 'శ్రీ' అనే పదాన్ని తొలగించి, కేవలం 'కె. కల్యాణ్ కుమార్' అని రిజిస్టర్ చేశారు" అని వెల్లడించారు. గతంలో ఆయన తల్లి అంజనా దేవి కూడా ఒక ఇంటర్వ్యూలో తన కొడుకు అసలు పేరు కల్యాణ్ కుమార్ అని స్పష్టం చేశారు.

# దృశ్యం-3కి నెంబర్ ప్లేట్ తలనొప్పి? అసలేంటీ వివాదం?

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన 'దృశ్యం 3' సినిమా ఓ వివాదంలో చిక్కుకుంది. చిత్రంలో చూపించిన ఓ వాహన నంబర్ ప్లేట్ తన కారుదేనని చెబుతూ ఇడుక్కి జిల్లాకు చెందిన రాజీవ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కుంచితన్నీ ప్రాంతానికి చెందిన రాజీవ్ తన ఫిర్యాదును మున్నార్ డీఎస్పీకి అందజేశాడు. సినిమాలో మోహన్‌లాల్ పాత్ర ఉపయోగించిన వాహనానికి తన వాహనం రిజిస్ట్రేషన్ నంబర్‌ను అనుమతి లేకుండా వాడారని ఆరోపించాడు. దీనికి ఆధారంగా తన వాహనం ఆర్‌సీ కాపీని కూడా సమర్పించాడు. సినిమాలో కనిపించే అన్ని సన్నివేశాల నుంచి ఆ నంబర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశాడు. ఆ నంబర్ వల్ల భవిష్యత్తులో తనకు అనవసర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపాడు. సినిమా గురించి చర్చ పెరగడంతో చాలా మంది తన వాహనాన్ని 'దృశ్యం' సినిమాలోని వాహనంగా గుర్తిస్తున్నారని రాజీవ్ చెప్పాడు. ముఖ్యంగా యువత ఎక్కువగా స్పందిస్తున్నారని వెల్లడించాడు. ఆసక్తికర విషయం ఏంటంటే రాజీవ్ దగ్గర ఉన్న వాహనం మహీంద్రా స్కార్పియో కాగా, సినిమాలో చూపించిన వాహనం మరో కంపెనీకి చెందినది. అయినప్పటికీ రిజిస్ట్రేషన్ నంబర్ మాత్రం తనదేనని ఆయన అంటున్నాడు. సినిమాబృందం తనను ముందుగా సంప్రదించలేదని, అనుమతి కూడా తీసుకోలేదని రాజీవ్ ఆరోపించాడు.



సమస్య పరిష్కారం కాకపోతే నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్, దర్శకుడు జీతూ జోసెఫ్‌తో పాటు సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించాడు.

# 18 రోజుల ప్రేమ.. ఐదేళ్ల నరకం.. ఆమిర్ ఖాన్ తమ్ముడితో విడాకులపై నటి ఎవా గ్రోవర్ సంచలన వ్యాఖ్యలు!

-ఆమిర్ ఖాన్ సోదరుడితో వివాహం, విడాకులపై నటి ఎవా గ్రోవర్ వెల్లడి

-18 రోజుల ప్రేమతో, తల్లిని ఎదిరించి పెళ్లి చేసుకున్నానన్న నటి

-పెళ్లయ్యాక భర్త నుంచి తీవ్ర గృహ హింస ఎదుర్కొన్నానని ఆరోపణ

-పాప పుట్టిన నెలకే వేధింపులు తట్టుకోలేక ఇంటి నుంచి వచ్చేసిన వైనం

-కష్టకాలంలో ఆమిర్ ఖాన్ తండ్రి, అత్తగారు అండగా నిలిచారని వెల్లడి



ప్రముఖ టీవీ నటి ఎవా గ్రోవర్ తన వివాహ బంధంపై చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ సవతి సోదరుడు హైదర్ అలీ ఖాన్‌తో తన పెళ్లి, ఆ తర్వాత ఎదుర్కొన్న గృహ హింస గురించి ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మనసు విప్పారు. కేవలం 18 రోజుల పరిచయంతో చేసుకున్న పెళ్లి తన జీవితాన్ని ఎలా నరకప్రాయం చేసిందో వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. 'రెడీ', 'కుంకుమ్' వంటి చిత్రాలు, సీరియళ్లతో ఎవా సుపరిచితురాలు. తన తల్లి వద్దని వారించినా వినకుండా, కేవలం 18 రోజుల ప్రేమ తర్వాత హైదర్ అలీ ఖాన్‌ను పెళ్లి చేసుకున్నట్లు ఎవా తెలిపారు. అంత తక్కువ సమయంలో ఒక వ్యక్తిని అంచనా వేయడంలో పొరపాటు చేశానని అన్నారు. ఈ పెళ్లి విషయంలో ఆమిర్ ఖాన్ కూడా తనను ముందుగానే హెచ్చరించారని, అయినా తాను తొందరపాటు నిర్ణయం తీసుకున్నానని ఆమె గుర్తుచేసుకున్నారు. పెళ్లయిన కొన్ని రోజులకే భర్త అసలు స్వరూపం బయటపడిందని, ఆయన తరచూ తనపై శారీరకంగా దాడి చేసేవాడని ఎవా కన్నీటిపర్యంతమయ్యారు. బంధం నిలబడుతుందనే ఆశతో పాపకు జన్మనిచ్చానని, కానీ బిడ్డ పుట్టిన నెలకే వేధింపులు ఎక్కువ కావడంతో, పసిపాపతో ఇంటి నుంచి బయటకు వచ్చేసినట్లు ఆమె వివరించారు. ఈ కష్ట సమయంలో తన తోటి నటీనటులు, సీరియల్ యూనిట్ సభ్యులు తనకు అండగా నిలిచారని ఆమె చెప్పారు. ఆమిర్ ఖాన్ తండ్రి, దివంగత నిర్మాత తాహిర్ హుస్సేన్, అత్తగారు షహనాజ్ తనకు ఎంతో మద్దతు ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. ఐదేళ్ల నరకయాతన తర్వాత హైదర్‌తో విడాకులు తీసుకున్నట్లు ఎవా గ్రోవర్ తెలిపారు. తొందరపాటు నిర్ణయాలు జీవితాలను నాశనం చేస్తాయని చెప్పడానికి తన అనుభవమే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.